ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 284 | పేజీలు: 6 | వెల: రూ.3/- | శుక్రవారం 23 జనవరి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# ధాన్యం దిగుబడి..
# కొనుగోలులోనూ రికార్డు

## 25 సంవత్సరాలలో ఇదే అత్యధిక రికార్డ్

తెలంగాణా రైతాంగం భాగస్వామ్యంతోటే ఇంతటి విజయం

ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యంతో 14.20 లక్షల మంది రైతులకు లబ్ది

బోనస్ తో కలిపి చెల్లించిన మద్దతు ధర మొత్తం 18,532.98 కోట్ల చెల్లింపు

వరి కొనుగోలులో అగ్రస్థానంలో నిజమాబాద్,నల్లగొండ జిల్లాలు

పౌర సరఫరాల, నీటిపారుదల, వ్యవసాయ శాఖల విజయమన్న -మంత్రి ఉత్తమ్






**హైదరాబాద్, జనవరి 22 (ప్రభాత ఉదయం)**

తెలంగాణా రాష్ట్రం ధాన్యం దిగుబడిలోనే కాకుండా ఖరీఫ్ సీజన్ లో కొనుగోలు చెందిన ధాన్యం దేశచరిత్రలోనే ఆల్ టైం రికార్డ్ నమోదు చేసుకుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గడిచిన 25 సంవత్సరాల వ్యవధిలో ఇదే అత్యధిక రికార్డ్ అని ఆయన చెప్పారు. 2025-26 రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకై పౌర సరఫరా శాఖా రూపొందించిన ప్రణాలికలపై గురువారం రోజున బేగంపేట ఐ.ఏ.ఎస్.ఆఫీసర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో జరిగిన సమీక్ష సమావేశానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల వ్యవదిలో అనుసరించిన విధానాల ఫలితమే ధాన్యం దిగుబడి, కొనుగోలులోనూ సంచలనాత్మక రికార్డ్ నమోదు చేసుకుందని ఆయన చెప్పారు. పౌరసరఫరాల శాఖా,నీటిపారుదల, వ్యవసాయ శాఖలు పరస్పరం సమన్వయం చేసుకోవడంతో పాటు తెలంగాణా రైతాంగం భాగస్వామ్యంతోటే ఇంతటి విజయం సాధించామని ఆయన చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల చరిత్రలోనే రికార్డ్ స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన ఘనత తెలంగాణా రాష్ట్రానికి దక్కిందన్నారు. దేశ చరిత్రలోనే ఇంత పెద్ద స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన దాఖలాలు



### బిఆర్ఎస్ నేత కెటిఆర్‌కు
# సిట్ నోటీసులు

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

నేడు 11 గంటలకు విచారణకు హాజరు కావాలని ఆదేశం

**హైదరాబాద్, జనవరి 22 (ప్రభాత ఉదయం)**

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో దూకుడు పెంచిన సిట్ అధికారులు తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం నాడు ఉదయం 11:00 గంటలకు జూబ్లీహిల్స్‌లోని ఏసీపీ కార్యాలయంలో విచారణకు హాజరవ్వాలంటూ కేటీఆర్‌కు నోటీసులిచ్చారు. సీఆర్‌పీసీ 160 కింద నందినగర్‌లోని కేటీఆర్ నివాసంలో ఈ నోటీసులను సిట్ అధికారులు అందజేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీ నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంపై సిట్ అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించనున్నారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రమేయం ఉన్న పోలీస్ ఉన్నతాధికారుల్లో కొందరు ఇప్పటికే అరెస్ట్ అవగా.. ఇప్పుడు నాయకుల విచారణ జరుగుతోంది. ఈ కేసులో ఇటీవలే మాజీ మంత్రి హరీశ్ రావుకు నోటీసులు జారీ చేసిన సిట్ అధికారులు.. ఆయన్ను కూడా ఇటీవల విచారించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయన్ను పలు అంశాలపై విచారించిన అధికారులు.. కీలక సమాచారం రాబట్టినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు కేటీఆర్‌కు

..మిగతా 2లో

# ఫ్యూచర్ సిటీలో ఏఐ డేటా సెంటర్



రూ.5వేల కోట్ల పెట్టుబడులు.. సుమారు 4వేల మందికి ఉపాధి

యూపీసీ వోల్ట్ తో తెలంగాణ ఒప్పందం

**హైదరాబాద్, జనవరి 22 (ప్రభాత ఉదయం)**

దేశంలోనే తెలంగాణను ఏఐ డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక పెట్టుబడిని సాధించింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం దావోస్‌లో యూపీసీ వోల్ట్ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. యూపీసీ వోల్ట్ సీఈవో హాన్ డీ గ్రూట్, యూపీసీ రిన్యూవబుల్స్ ఏపీఏసీ సహ వ్యవస్థాపకుడు స్టీవెన్ జ్వాన్, యూపీసీ రిన్యూవబుల్స్ ఇండియా సీఈవో అలోక్ నిగమ్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నెదర్లాండ్స్ కు చెందిన యూపీసీ

..మిగతా 2లో



# గ్రీన్‌లాండ్‌తో మాకు పని లేదు

ఆ సత్తా అమెరికాకే: పుతిన్ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జనవరి 22 (ప్రభాత ఉదయం)**

గ్రీన్‌లాండ్ భద్రతకు రష్యా, చైనా నుంచి ముప్పు ఉందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపణలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ పరిణామాలపై తాజాగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందించారు. గ్రీన్‌లాండ్ వ్యవహారంతో తమకు సంబంధం లేదని పేర్కొన్నారు. రష్యాలో జరిగిన ఓ కార్యక్రమంలో పుతిన్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. గ్రీన్‌లాండ్‌పై ప్రస్తుతం జరుగుతున్న వ్యవహారంతో తమకు పని లేదన్నారు. ఈ సమస్యను అమెరికా, డెన్మార్క్‌లు కలిసి పరిష్కరించుకుంటాయని ఆశిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా డెన్మార్క్ గ్రీన్‌లాండ్‌ను ఒక భాగంగా మాత్రమే చూస్తోందని, దానిపై

..మిగతా 2లో

### లోయలో పడిన ఆర్మీ వాహనం..
# 10 మంది సైనికులు మృతి

జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం

200 అడుగుల లోతులోకి పడిపోయిన బుల్లెట్ ప్రూఫ్ వాహనం

గాయపడిన సైనికులు మిలిటరీ ఆసుపత్రికి తరలింపు

**న్యూఢిల్లీ, జనవరి 22 (ప్రభాత ఉదయం)**

జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఇండియన్ ఆర్మీకి చెందిన వాహనం లోయలో పడిపోయింది. చంబా-బందేర్వా హైవేపై ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 10 మంది సైనికులు ప్రాణాలు కోల్పోగా... పలువురు గాయపడ్డారు. ఆర్మీకి చెందిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో 17 మంది ప్రయాణిస్తున్నారు. డ్రైవర్ వాహనాన్ని అదుపు చేయలేకపోవడంతో ప్రమాదం సంభవించింది. లోయలో సుమారు 200 అడుగుల లోతులోకి వాహనం పడిపోయింది. హై ఆల్టిట్యూడ్ పోస్టు వద్దకు వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. వెంటనే ఆర్మీతో పాటు పోలీసులు సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడినవారిని ఉదంపూర్ మిలిటరీ ఆసుపత్రికి తరలించారు.



### నైనీ కోల్ మైన్స్ టెండర్
# నోటిఫికేషన్ రద్దు

పాలనాపరమైన కారణాల వల్లే నిర్ణయమన్న సింగరేణి

నైనీ కోల్ బ్లాక్ వివాదం - టెండర్ రద్దుపై రంగంలోకి దిగిన కేంద్ర బృందం

టెండర్ రద్దు కారణాలను విచారించనున్న కేంద్ర బృందం - విచారణ బృందంలో ఇద్దరు కేంద్ర బొగ్గు శాఖ అధికారులు

ఇటీవల రాష్ట్రంలో రాజకీయ రగడ రేపిన బొగ్గుగనుల టెండర్ కాంట్రాక్టు




**హైదరాబాద్, జనవరి 22 (ప్రభాత ఉదయం)**

ఒడిశాలోని నైనీ బొగ్గు గని టెండర్ల నోటిఫికేషన్ ను రద్దు చేస్తున్నట్లు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సీసీఎల్) తాజాగా ప్రకటించింది. పాలనాపరమైన కారణాల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. నైనీ కోల్ మైన్స్ టెండర్ల విషయంలో ఇటీవల తీవ్ర ఆరోపణలు రావడంతో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, గనుల శాఖ మంత్రి భట్టి విక్రమార్క స్పందించి టెండర్లు రద్దు చేస్తున్నట్లు ఇటీవల ప్రకటించారు. షెడ్యూల్ ప్రకారం.. సాయంత్రం 5 గంటల నుంచి బిడ్డింగ్ ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉండగా టెండర్ రద్దు చేస్తున్నట్లు ఎస్ సీసీఎల్ ప్రకటించింది. మరోవైపు, నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ సింగరేణి పాలకమండలిని ప్రశ్నించింది. టెండర్ల విషయంలో అవినీతి ఆరోపణలు ఎందుకు వస్తున్నాయని, సైట్ విజిట్ ధృవీకరణ పత్రాలు ఎందుకు ఇవ్వడం లేదని సంయుక్త కార్యదర్శి సంజయ్ కుమార్ నిలదీశారు.



# ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

ఎన్‌కౌంటర్‌లో 15 మంది నక్సల్స్ మృతి

మావోయిస్టుల ఏరివేత ముమ్మరం

సారండా అడవుల్లో భద్రతా దళాల వేట

2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్ట్ రహితంగా మార్చాలన్నది కేంద్రం లక్ష్యం

2

# సామ రూపేష్ రెడ్డిను సన్మానించిన బాజీరావు బాబా కమిటీ సభ్యులు

**ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 22 ( ప్రభాత ఉదయం)**

బేల మండలంలోని సాంగిడి గ్రామంలోని బాజీరావు మహారాజ్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పంచాయతీ పాలకవర్గ సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మహారాజ్ ఆలయం వద్ద నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో సర్పంచ్ భూపతిరెడ్డి ఉప సర్పంచ్ జిమ్మ శేఖర్ ,యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు సామ రూపేష్ రెడ్డి తో పాటు వార్డు సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు.ఆలయ అభివృద్ధికి పాలకవర్గ సభ్యులు నాయకులు కృషి చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షులు కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు నవగరే మోరేశ్వర్,ఉపాధ్యక్షుడు శ్యామ్ రావుతో పాటు యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మేకల జితేందర్,రవీందర్ పటేల్,సామ నర్సారెడ్డి,కాంగ్రెస్



పార్టీ వార్డ్ మెంబర్లు వినోద్,మంచికంటి సాయి,మంచికటి ఉషన్న,గెడం సతీష్,సిద్రప్ సునిల్,రనీల్,రాజు,విటోబా, సీనియర్ నాయకులు దయాకర్ పటేల్,ప్రకాష్ నవగరే, బోయర్ సునిల్, సామ గణేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ధాన్యం దిగుబడి..
# కొనుగోలులోనూ రికార్డు

మొదటి పేజీ తరువాయి...

దేశంలోని మరే ఇతర రాష్ట్రాలలో లేవని ఆయన తెలిపారు. 2020-21 లో నమోదు అయిన 70.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు రికార్డ్ ను అధిగమించి తాజాగా జరిగిన ఖరీఫ్ సీజన్ లో71.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి దేశ చరిత్రలోనే కొత్త అధ్యాయం సృష్టించిందన్నారు. మద్దతు ధర తో పాటు సన్నాలకు మొట్టమొదటి సారిగా తెలంగాణా ప్రభుత్వం అందిస్తున్న బోనస్ తో కలిపి మొత్తం 18,532.98 కోట్ల రూపాయలను 14.20 లక్షల మంది రైతులకు చెల్లించామన్నారు. ఖరీఫ్ సీజన్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్దంగా రూపొందించిన మేరకు అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా 8,548 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు కొనుగోలు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో రైతులు ఎక్కడ ఇబ్బంది పడకుండా కొనుగోలు పక్రియ ముగిసిందని ఆయన వివరించారు. అందుకు పౌర సరఫరాల శాఖ సిబ్బంది పని తీరును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అధిక దిగుబడులతో పాటు రికార్డ్ స్థాయిలో కొనుగోలు చెసిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి భారత ఆహార సంస్థతో పాటు ప్రజాపంపిణీ వ్యవస్థ కు సరఫరా చేయడంతో పాటు తెలంగాణా బియ్యానికి అంతర్జాతీయ మార్కెట్లో ఉన్న డిమాండ్ ను పట్టి విదేశాలకు ఎగుమతి చేసేందుకు విధి విధానాలను రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉన్న ధాన్యాన్ని పండించేందుకు గాను రైతులను ప్రోత్సహించేందుకు ప్రోత్సాహకాల ఆవశ్యకతను ఆయన వివరించారు. అంతర్జాతీయ మార్కెట్ కు బియ్యాన్ని ఎగుమతి చెసేందుకు కుడా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు పక్రియలో రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 38,000 కోట్లను నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం కుడా ఒక అరుదైన రికార్డే అని ఆయన చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతాంగం పట్ల అనుసరించిన విధానాలతో సంచలనాత్మక ఫలితాలు సాధించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థలోనూ

విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు.అర్హులైన నిరుపేదలందరికీ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్నబియ్యం 3.17 కోట్ల మందికి ఉచితంగా పంపిణీ చేస్తున్నామని,అంటే రాష్ట్ర జనాభాలో 85? లబ్ది పొందుతున్నారని ఆయన వివరించారు.అర్హులైన ప్రతి లబ్దిదారుకు నెలకు ఆరు కిలోల బియ్యం ఉచితంగా అందిస్తున్నామన్నారు. సన్నబియ్యం పంపిణీ మీద 13,650 కోట్లు ఖర్చు పెడుతున్నట్టు ఆయన తెలిపారు.

÷-రజాపంపిణీ వ్యవస్థలో ఉన్న నాణ్యతా లోపాలు గుర్తించడంతో పాటు అక్రమంగా బ్లాక్ మార్కెట్ కు తరలి పోయే విధానానికి క్లళెం వేసి నాణ్యతా ప్రమాణాలపై కఠిన నిబంధనలు అమలులోకి తెచ్చామన్నారు. ధాన్యం కొనుగోళ్ల పక్రియ సీజన్ కు సీజన్ కు పెరుగుతున్న నేపద్యంలో అందుకు అనుగుణంగా నిల్వ చేసేందుకు మౌలిక సదుపాయాల ఆధునీకరణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ధాన్యాన్ని నిల్వచేసే గోదాముల సామర్థ్యం 29 లక్షల మెట్రిక్ టన్నుల వరకు పరిమితము అయ్యిందని,ఈ గోదాములను భారత ఆహార సంస్థ,రాష్ట్ర గోదాముల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహణ కొనసాగుతుందని అయితే నాణ్యతా లోపాలతో నిల్వ ఉంచిన బియ్యం చేడి పోయి రాష్ట్ర ప్రభుత్వానికి భారీ నష్టం వాటిల్లుతుందని ఆయన తెలిపారు.

÷ళిందప్రభుత్వం సహకారంతో పాటు ప్రవైట్ సంస్థల భాగస్వామ్యం తో ధాన్యం నిలువ ఉంచే గోదాములను సైలో పద్దతిలో ఆధునికరించేందుకు ప్రభుత్వం యోచిస్తోందన్నారు.. ఆధునికీకరణతో తేమ శాతం నియంత్రణలో ఉండడంతో పాటు నష్టానివారణ చర్యలు చేపట్టవచ్చన్నారు. అయితే ప్రారంభంలో ఆధునీకరణకు ఖర్చు ఎక్కువే అయినప్పటికీ నిల్వ చేసిన బియ్యం చెడిపోకుండా ఉంటే అది ప్రయోజనం కలిగిస్తుందన్నారు. బీహార్ వంటి రాష్ట్రాల నుండి వలస వచ్చే కార్మికులపై తెలంగాణా రాష్ట్రంలో రైస్ మిల్లులు ఆధారపడుతున్నాయని,ఇటీవల ఆ రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే వలస వచ్చిన కార్మికులు వారి వారి స్వస్థలాలకు వెళ్లిపోవడంతో కొనుగోళ్ల పక్రియకు ఆటంకాలు ఏర్పడ్డాయని ఆయన చెప్పారు. అటువంటి పరిస్థితి తిరిగి ఉత్పన్నం కాకుండా ఉండేందుకు గాను స్థిరమైన కార్మిక వ్యవస్థ ఏర్పాటు ఆవశ్యకతను ఆయన సూచించారు. అదే విదంగా మిల్లింగ్ రంగం గురుంచి ఆయన ప్రస్తావిస్తూ ప్రభుత్వం రూపొందించిన నిబంధనలు పాటించిన మిల్లర్లకు సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని తప్పిదాలకు పాల్పడితే మాత్రం చర్యలు కఠినాత్మకంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. రాజకీయ వత్తిళ్లకు లొంగకుండా నిబంధనల అమలులో సిబ్బంది కఠినంగా ఉండాలని ఆయన ఉద్బోధించారు. అదే సమయంలో డిఫాల్ట్ అయిన మిల్లులకు ధాన్యం కేటాయింపు ప్రసక్తే లేదని ,పౌర సరఫరాల శాఖ రూపొందించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాల్సిందేనున్నారు. పెరుగుతున్న ధాన్యం ఉత్పత్తి కనుగుణంగా ఎగుమతులను లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్రంలో మిల్లుల పరిశ్రమని ప్రోత్సహించె విదంగా విధివిదానలను త్వరలో ప్రకటించ నున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా మరిన్ని నిత్యావసర సరుకుల సరఫరాకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ఆయన చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డ్రైయర్లు ,పాడి క్లినర్ల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని,అన్ని వేళల ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

## ఎన్‌కౌంటర్‌లో 15 మంది నక్సల్స్ మృతి

## మావోయిస్టుల ఏరివేత ముమ్మరం

## సారండా అడవుల్లో భద్రతా దళాల వేట

## 2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్ట్ రహితంగా మార్చాలన్నది కేంద్రం లక్ష్యం

**న్యూఢిల్లీ, జనవరి 22 (ప్రభాత ఉదయం)**

ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. సింగ్‌భూం జిల్లాలో భద్రతా దళాలు జరిపిన ఆపరేషన్‌లో 15 మంది మావోయిస్టులు హతమయ్యారు. సారండా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

వివరాల్లోకి వెళితే, సింగ్‌భూం జిల్లాలోని సారండా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో పోలీసులు, సీఆర్‌పీఎఫ్ కోబ్రా బలగాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా దళాలపై మావోయిస్టులు కాల్పులకు తెగబడటంతో, బలగాలు దీటుగా ప్రతిఘటించాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో కూంబింగ్ కొనసాగుతోంది.

2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్ట్ రహితంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సహా మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో భద్రతా బలగాలు నిర్మూలన చర్యలను ముమ్మరం చేశాయి. ఝార్ఖండ్‌లో జరిగిన ఈ తాజా ఎన్‌కౌంటర్‌ను కూడా ఈ ఆపరేషన్లలో భాగంగానే అధికారులు చూస్తున్నారు.

మృతుల గుర్తింపు, స్వాధీనం చేసుకున్న ఆయుధాల వివరాలను అధికారులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఈ ఘటనతో మావోయిస్టుల ఏరివేత దిశగా మరో కీలక ముందడుగు పడినట్లయిందని భద్రతా వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## బిఆర్ఎస్ నేత కెటిఆర్‌కు
# సిట్ నోటీసులు

మొదటి పేజీ తరువాయి...

నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది.ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడంపై హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. 'నిన్న నాకు నోటీసులు ఇచ్చారు. ఇప్పుడు కేటీఆర్‌కు ఇచ్చారు. బొగ్గు స్కామ్‌పై సమాధానం చెప్పే దమ్ములేదు. రేవంత్ రెడ్డి ఎన్ని నోటీసులు ఇచ్చినా.. 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేసేదాకా వదలబోము. ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా.. రేవంత్‌ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఆయన వెంటపడుతూనే ఉంటాం' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# ఫ్యూచర్ సిటీలో ఏఐ డేటా సెంటర్

మొదటి పేజీ తరువాయి...

రిన్యూవబుల్స్ గ్రూప్, వోల్ట్ డేటా సెంటర్స్ కలిసి యూపీసీ వోల్ట్ సంస్థగా ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈ సంస్థ భారత్ ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల సామర్థ్యంతో ఏఐకు అనుకూలమైన డేటా సెంటర్ నెలకొల్పనుంది. ఈ ప్రాజెక్టుకు ఐదేళ్లలో రూ.5,000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ డేటా సెంటర్‌కు అవసరమైన విద్యుత్ సరఫరాకు 100 మెగావాట్ల సామర్థ్యంతో ప్రత్యేక పునరుత్పాదక విద్యుత్ ఎ÷-లాంట్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ దశలోనే 3వేల మందికి పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి. డేటా సెంటర్ ప్రారంభమైన తర్వాత మరో 800 మందికి ఉద్యోగ అవకాశాలుంటాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడంలో ఆధునిక డిజిటల్ మౌలిక వసతులు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు అభివృద్ధిని సాధించడమే రాష్ట్ర లక్ష్యమని స్పష్టం చేశారు. ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. అధునాతన ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటుకు అవసరమైన ప్రోత్సాహకాలు, సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. నెట్ జీరో సిటీ అభివృద్ధే తెలంగాణ విజన్ లో భాగమని అన్నారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# నేడు శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో వసంత పంచమి అక్షరాభ్యాస వేడుకలు

**ఆదిలాబాద్ జిల్లా, జనవరి 22 (ప్రభాత ఉదయం):**

ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో చదువుల తల్లి సరస్వతీ మాత జన్మదినమైన వసంత పంచమి సందర్భంగా 3 నుండి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధాన ఆచార్యులు బాస మీనా తెలిపారు.ప్రతి సంవత్సరం వసంత పంచమి రోజున సంప్రదాయబద్ధంగా నిర్వహించే అక్షరాభ్యాస వేడుకల మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వేద పండితులచే హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నారులకు అక్షర శ్రీకారం చేయించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి శ్రీ శివానంద్ మహారాజ్ వస్తున్నారు. విద్యారంభానికి ఈ రోజు ఎంతో శుభప్రదమైనదిగా భావిస్తూ తల్లిదండ్రులు తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన తల్లిదండ్రులు తమ 3 నుండి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులను ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పాఠశాలకు తీసుకువచ్చి పూజలో పాల్గొని అక్షర శ్రీకారం చేయించుకోవచ్చని పేర్కొన్నారు. వసంత పంచమి సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా పిల్లల విద్యా జీవితం శుభారంభం కావాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

# ప్రతిపక్ష నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపుకు పాల్పడుతోంది:

## మాజీ కౌన్సిలర్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్

## కేటీఆర్‌పై సిట్ దర్యాప్తును ఖండించిన బీఆర్ఎస్

**రాజేంద్రనగర్,జనవరి22(ప్రభాత ఉదయం)**



మొన్న హరీష్ రావుకు,ఇవాళ కేటీఆర్‌కు నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్షసాధింపు చర్యేనని మాజీ కౌన్సిలర్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ అన్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు,హరీష్ రావు,ల పై సిట్ దర్యాప్తుకు పిలవడాన్ని తీవ్రంగా ఖండించారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డినగర్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు.ఈ సందర్బంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను వదిలేసి,ప్రతిపక్ష నేతలను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షకు పాల్పడుతుందని విమర్శించారు.విపక్ష నాయకులను వేధించడానికి చేస్తున్న దుర్మార్గమైన చర్య అని అన్నారు. సమయాన్ని వృథా చేయడంతో పాటు రాష్ట్రంలో నెలకొన్న ప్రభుత్వ వ్యతిరేకత నుంచి దృష్టిని మరల్చడానికి నాయకులపై కేసులు వేస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికే ఈ కేసులో ఎలాంటి సారాంశం లేదని సుప్రీం కోర్టు స్పష్టంగా తెలిపిందని పేర్కొన్నారు.అధికార పార్టీ నిరాశ , భయంలో కొట్టుమిట్టాడుతుందని అన్నారు.కేవలం రాజకీయ ప్రతీకారం తీర్చుకోవడానికి,బీఆర్ఎస్ నాయకత్వాన్ని ఇబ్బంది పెట్టడానికి చేస్తున్న కుట్ర అని ఆరోపించారు.మున్సిపల్ ఎన్నికల వేళ ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇటువంటి నోటీసులు ఇస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలో యూరియా దొరకక రైతులు అల్లాడుతున్నా,రైతు భరోసా ఊసే లేదని ధ్వజమెత్తారు.ఫోన్ ట్యాపింగ్,ఫార్ములా ఈ-రేస్ వంటి కేసుల్లో ఎలాంటి ఆధారాలు లేవని, రెండేళ్లుగా దర్యాప్తు చేసినా ఏమీ తేల్చలేకపోయారని ఎద్దేవా చేశారు.రేవంత్ రెడ్డి సర్కారు ఆడించినట్లు పోలీస్ యంత్రాంగం ఆడటం విచారకరమని అన్నారు.ముఖ్యమంత్రి దావోస్‌లో విహరిస్తుంటే, ఇక్కడ అక్రమ అరెస్టులు,విచారణలతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు.ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని నోటీసులు ఇచ్చినా వాటన్నింటినీ న్యాయపరంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

# గ్రీన్‌లాండ్‌తో మాకు పని లేదు

మొదటి పేజీ తరువాయి...

వివక్ష చూపించడం లేదని వ్యాఖ్యానించారు. అయితే, ఈ వ్యవహారంపై ఎవరూ ఆసక్తి చూపిస్తున్నారని తాను అనుకోవడం లేదన్నారు. ఈ క్రమంలో ఇతరుల భూభాగాలను స్వాధీనం చేసుకోవడంలో అమెరికాకు సుదీర్ఘ చరిత్ర ఉందన్నారు. గ్రీన్‌లాండ్ కొనుగోలుకు దాదాపు 1 బిలియన్ డాలర్ల వరకు ఖర్చవుతుందని.. ఆ మొత్తాన్ని భరించగల సామర్థ్యం అగ్రరాజ్యానికి ఉందని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా 1867లో అలస్కాను రష్యా 7.2 మిలియన్ డాలర్లకు యూఎస్‌కు విక్రయించిన విషయాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు.

**శాంతి మండలిపై విభిన్న ప్రకటనలు..**

గాజా పునర్నిర్మాణానికి సంబంధించి ట్రంప్ శాంతి మండలిని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. ఇందులో చేరేందుకు పుతిన్ అంగీకరించారని ట్రంప్ ప్రకటించారు. అయితే, ఈ ప్రతిపాదనను ఇంకా పరిశీలిస్తున్నామని తాజాగా పుతిన్ స్పష్టం చేశారు. వ్యూహాత్మక భాగస్వాములతో సంప్రదించిన తర్వాతే దీనిపై నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈక్రమంలో మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం అమెరికా స్తంభింపజేసిన తమ ఆస్తుల నుంచి 1 బిలియన్ డాలర్లు విరాళంగా ఇస్తామని తెలిపారు.

# మహిళా మండలి భవనం మహిళలకే ఉండాలి

### సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ఇవ్వ వద్దు

### సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి అవసరమైతే ఈ సేవా కార్యాలయాన్ని ఇవ్వండి

**రాజేంద్రనగర్, జనవరి 22 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ లో గల శ్రీ వెంకటేశ్వర మహిళా మండలి భవనాన్ని మహిళల కోసమే కేటాయించాలని మహిళా మండలి అధ్యక్షురాలు దుంబాల ఝాన్సీ ఉమా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు పి ఉమామహేశ్వరి, మహిళా సంఘం నేతలు మంజుల, రజియా డిమాండ్ చేశారు. మహిళా మండలి భవనాన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ఇస్తామనడం మంచిది కాదన్నారు. గ్రామపంచాయతీలుగా ఉన్న కాలం నుంచి ప్రస్తుతం ఉన్న భవనం మహిళా మండలి భవనేమే అని గుర్తు చేశారు. ప్రేమావతి పేట్ సర్పంచ్ గా పనిచేసిన బాల్ రెడ్డి తన హయాంలో ఇక్కడ భవనాన్ని నిర్మించగా, అది శిథిలావస్థకు చేరుకుందన్నారు. అలా శిథిలావస్థకు చేరుకున్న భవనాన్ని మహిళా సంఘం నేతలు బషీరా రహమాన్ , ఎం యాదమ్మ యాదవ్ లు పోరాడి మహిళా భవనం స్థలాన్ని కాపాడరన్నారు. ఆ స్థలంలో మాజీ కార్పొరేటర్ దివంగత జాలిగం సత్యనారాయణ కృషితో రూ .20 లక్షల ను కేటాయించి మహిళా భవనం నిర్మించుకోవడం జరిగిందన్నారు. అందులో అప్పటి వార్డ్ మెంబర్ ఎ .మాధవి నవజ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షులు , అనేకమంది సహకారం అందజేశారని గుర్తు చేశారు. కొన్ని కారణాలవల్ల మహిళా



రాజేంద్రనగర్ శ్రీ వెంకటేశ్వర మహిళా మండలి ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న మహిళా మండలి సభ్యులు

భవనాన్ని రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు తీసుకున్నారని , ఆ తర్వాత వార్డు కార్యాలయం పెట్టారని అన్నారు . ప్రస్తుతం ఆ భవనాన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ఇస్తామనడంలో అర్థం లేదన్నారు. ఈ విషయంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి , రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్ లు కల్పించుకొని మహిళల కోసం నిర్మించుకున్న భవనాన్ని మహిళా మండలి కే ఉండేటట్లు చూడాలన్నారు. లేకపోతే వారిని మహిళా లోకం క్షమించదని గుర్తు చేశారు. నిరసన కార్యక్రమంలో పలువురు మహిళా నేతలు పాల్గొన్నారు.

# ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఈ ఏ సిద్ధిఖీ మృతి

**రాజేంద్రనగర్, జనవరి 22 (ప్రభాత ఉదయం)**



ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త, పద్మశ్రీ ప్రొఫెసర్ ఈ ఏ సిద్ధిఖీ (89) రాజేంద్రనగర్ సర్కిల్ హపీ హోమ్స్ కాలనీ లోని తన నివాసంలో గురువారం రాత్రి మరణించారు. ఆయన మరణంతో భారత దేశం ఓ గొప్ప వ్యవసాయ శాస్త్రవేత్త ను కోల్పోయిందని చెప్పవచ్చు. మూడు నెలలుగా అనారోగ్యం తో బాధపడుతున్నట్లు తెలిసింది. ప్రొఫెసర్ ఈ ఏ సిద్ధిఖీ కి బార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. వ్యవసాయ రంగంలో ఆయన చేసిన సేవలకు గాను భారత ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ అవార్డు అందచేశారు. 1937 జూలై 15న ఆయన తమిళనాడు లోని ఇలియమ్ గుడి ప్రాంతంలో ఆయన జన్మించారు. 1948 నుంచి 1954 వరకు ఇళయంగుడి హై స్కూల్ ప్రాథమిక విద్య అభ్యసించారు.అనంతరం శివ గంగైలోని రాజా దొరైసింగం మెమోరియల్ కాలేజ్ చదువుకున్నారు.మద్రాస్ యూనివర్సిటీ లోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించారు. ఆనంతరం ఆయన న్యూ డిల్లీ లోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఐ ఏ ఆర్ ఐ) వ్యవసాయ విద్య ను చదివారు.ఆ తర్వాత ఐ ఏ ఆర్ ఐ లో సైటోజెనెటికిస్ట్ గా,సీనియర్ సైంటిస్ట్ (బ్రీడింగ్) గా ఉద్యోగ జీవితం ప్రారంబించారు. ఇంటర్నేషనల్ రైస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఈజిప్ట్ / ఫిలిప్పీన్స్ లో వరి లో నిష్ణాతులు గా పరిశోధనలు చేశారు. అనంతరం ఐ ఏ ఆర్ ఐ లో ప్రొఫెసర్ ఆఫ్ జెనెటిక్స్ గా, రాజేంద్రనగర్ లోని డైరెక్టర్ ఆఫ్ రైస్ రీసెర్చ్ లో ప్రాజెక్ట్ డైరెక్టర్ గా సేవలందించారు. 1994 నుంచి 1997 వరకు భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐ సీ ఏ ఆర్) లో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (క్రాప్ సైన్స్) గా సేవలు అందించారు. ఆయనకు పదుల సంఖ్యలో అవార్డులు వచ్చాయి.



వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను కలిసి తమ సమస్యలను చెప్పుకుంటున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న అధ్యాపకులకు ఆరోగ్య సేవలు అందించాలి

**రాజేంద్రనగర్, జనవరి 22(ప్రభాత ఉదయం) :**

తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను మర్యాదపూర్వకంగా కలిసారు . వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న బోధన సిబ్బందికి హెల్త్ స్కీం, హెల్త్ కార్డ్స్ , యాక్సిడెంట్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ వర్తించేటట్లు చూడాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు, బోధన సిబ్బంది నిరంతరం రైతు సంక్షేమశీ కొరకై కృషి చేయడం జరుగుతుందన్నారు . వ్యవసాయ శాస్త్రవేత్తలు ఎల్లప్పుడూ వ్యవసాయ క్షేత్రాలలో, రైతుల పొలాలలో పరిశోధన నిమిత్తం తిరగడం జరుగుతుందని వారి కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డ్స్ , హెల్త్ ఇన్సూరెన్స్ స్కీములు వర్తింపజేసి ప్రభుత్వం అండగా నిలబడాలన్నారు . మంత్రి మా విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించారని టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు అసోసియేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు . మంత్రి ని కలిసిన వారిలో అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం శంకర్, ప్రొఫెసర్ రాజేశ్వర్ నాయక్, డాక్టర్ భరత్ భూషణ్, డాక్టర్ ఎస్ శ్రీనివాసరావు, డాక్టర్ పి రేవతి ఉన్నారు.



# నేడు రాజేంద్రనగర్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రాజేంద్రనగర్, జనవరి 2 తేదీ (ప్రభాత ఉదయం)**

వ్యవసాయ విశ్వవిద్యాలయం, జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ లాల్లో గల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలలో ఉన్న ప్రాంతాలలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శుక్రవారం సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం దుర్గాప్రసాద్ తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని రాజేంద్రనగర్, మాణిక్య మక్కాలని, మానసా హిల్స్, కొత్వాల్ గూడ, గ్రీన్ వాక్ వేస్, బుద్వేల్ , గ్రీన్ సిటీ, జానచైతన్య ఫేజ్-×××, టీచర్స్ కాలనీ, సాయికృష్ణ కాలనీ, బగవత్‌గూడ లలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు, ఎన్ ఐ ఆర్ డి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి నుండి 1 గంటల వరకు రాజేంద్రనగర్, ఎన్ఐఆర్డీ , ఎం ఆర్ వో ఆఫీస్ , మేనేజ్, గ్రేహౌండ్, మాణిక్యమ్మ కాలనీ, మీ సేవ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు. విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉన్న ప్రాంతాల అధికారుల సెల్ నంబర్లు8712470086, రాజేంద్రనగర్ 8712470138 లు



# పేద విద్యార్థుల విద్యావృద్ధికి అండగా ఉంటా

### ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,జనవరి22(ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో పేద విద్యార్థులకు తన వంతుగా అండగా ఉంటానని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.హైదర్షాకోట్ డివిజన్ పరిధిలో నివాసముండే సాయిరాంగౌడ్ గత సంవత్సరం చనిపోవడం జరిగింది.వారి కుమార్తెలు వైష్ణవి,సుభాషినిలు చదువు నిమిత్తం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను సంప్రదించగా హాస్టల్ కొరకు సిఫారసు లేఖను అందజేశారు.ఎమ్మెల్యే చొరవతో ఇద్దరు విద్యార్థినిలు కీసరలోని బాలికల ప్రభుత్వ హాస్టల్లో సీటు పొందారు.తండ్రి లేని పిల్లల భవిష్యత్తు కోసం కృషి చేసిన ఎమ్మెల్యేకు విద్యార్థినిల తల్లి అపర్ణ,బంధువులు శ్రీనివాస్ గౌడ్,హరీష్ గౌడ్‌లు అభినందనలు తెలిపారు.ఈ మేరకు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..స్థానికంగా పేద విద్యార్థులకు తన వంతుగా అండగా ఉంటానని వివరించారు.



# హెల్మెట్ ధరించి వాహనం నడపాలి

### డిసిపి రాజా మహేంద్ర నాయక్

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 22(ప్రభాత ఉదయం):**

రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం లో భాగంగా గురువారంపట్టణంలో జనగామ డిసిపి రాజా మహేంద్ర నాయక్ వాహనదారులకు హెల్మెట్లు బహుకరించి రోడ్డు భద్రతపై ముఖ్య సూచనలు చేశారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ ప్రతి వాహనదారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలి అని తెలిపారు. ముఖ్యంగా టూ వీలర్ నడిపే వారు, వెనుక కూర్చున్నవారు కూడా హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని సూచించారు. హెల్మెట్ ధరించడం వలన ప్రమాదాల సమయంలో తలకు గాయాలు తగ్గి ప్రాణనష్టం నివారించవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు.అదేవిధంగా వాహనదారులు వేగ నియంత్రణ పాటించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ అనుసరించడం, రాంగ్ రూట్ లో వెళ్లకుండా ఉండటం, మొబైల్ ఫోన్ ఉపయోగించకుండా డ్రైవింగ్ చేయడం వంటి నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ కి సంబంధించి ఏఎస్పి, ఇన్స్పెక్టర్, ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొని వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ప్రజలందరూ పోలీస్ వారి సూచనలను స్వీకరించి రోడ్డు ప్రమాదాలను నివారించడంలో సహకరించాలని కోరారు.



మైలార్ దేవుపల్లి లో భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

# మైలార్‌దేవ్‌పల్లిలో భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం

### తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్, జనవరి 22 (ప్రభాత ఉదయం) :**

మైలార్ దేవ్ పల్లి లోస్థానికులను వేధిస్తున్న డ్రైనేజీ వ్యవస్థను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మైలార్ దేవ్ పల్లి లో 20 లక్షల రూపాయలతో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... భవిష్యత్తులో ఎలాంటి మురుగు సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు.డివిజన్‌లో మౌలిక వసుతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం బస్తీల్లో పర్యటించిన శ్రీనివాస్ రెడ్డి స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. దృష్టికి వచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన సంబంధిత అధికారును ఆదేశిచారు.ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరగా పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం ఖదీర్, లోక్ నాథ్, నాయకులు పిల్లి శేఖర్ యాదవ్, కుంబ యాదయ్యజగన్ యాదవ్,అయిటి పాముల మల్లిఖార్జున్, అయిటి పాముల దయానంద్,రామిడి మధుసూదన్ రెడ్డి,ఎన్ను శంకర్ రెడ్డి,గుమ్మడి రవీందర్ రెడ్డి,కే.ఎన్. ఉమామహేశ్వర్, కే.ఎన్. దయానంద్, మజర్ తదితరులు పాల్గొన్నారు.

# వసంత పంచమి పేరుతో విద్య వ్యాపారం చేస్తే సహించేది లేదు

### టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మినివాస్

**రాజేంద్రనగర్,జనవరి22(ప్రభాత ఉదయం)**



వసంత పంచమి వంటి పవిత్రమైన పండుగను ఉపయోగించుకొని,విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలు అడ్మిషన్లు చేపడుతుండటంపై టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు శంషాబాద్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన హాజరై మాట్లాడుతూ..“వసంత పంచమి అనేది విద్య,జ్ఞానానికి ప్రతీక అని అన్నారు.అలాంటి పండుగను వ్యాపారంగా మార్చి,ముందస్తు అడ్మిషన్లు,డొనేషన్ల వసూలు చేయడం చట్టవిరుద్ధమన్నారు.విద్య వ్యాపారం కాదని,అది బాధ్యత,సేవ అని స్పష్టం చేశారు.విద్యాశాఖ నిర్ణయించిన అడ్మిషన్ నిబంధనలు,కాలపరిమితులను ఉల్లంఘిస్తూ తల్లిదండ్రులపై మానసిక ఒత్తిడి తెచ్చే విధానాలు అమలు చేయడం పూర్తిగా తప్పని ఆయన అన్నారు.పిల్లల భవిష్యత్తును నిబంధనలకు విరుద్ధంగా ఎవరూ దోపిడీ చేయనివ్వకండని,ప్రభుత్వ నిబంధనలే పిల్లలకు రక్షణ కవచమని విజ్ఞప్తి చేశారు.అధికారులు నిబంధనలను కఠినంగా అమలు చేస్తారని,తమకు పూర్తి విశ్వాసం ఉందన్నారు.అక్రమ అడ్మిషన్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.న్యాయమైన,నాణ్యమైన విద్య కోసం విద్యాశాఖ,తల్లిదండ్రులు,సమాజం కలిసి పనిచేయాలన్నారు.విద్యార్థుల హక్కుల కోసం టిఎస్ఎస్ఓ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ఓ సభ్యులు సర్వజిత్,నికేతిన్, విశ్వంత్,శ్రీధర్,గజానంద్,ఉదయ్,నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## చీరల పంపిణీ నిలిపివేయాలని అదనపు కలెక్టర్ నర్సింగ రావుకి

# వినతిపత్రం అందజేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు



గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 22(ప్రభాత ఉదయం) ఎన్నికల ముందు ప్రభుత్వ పథకాలను పంపిణీ చేస్తూ ప్రజలను మోసం చేస్తుందని గద్వాల జిల్లా బిజెపి అధ్యక్షులు రామాంజనేయులు జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు ని కలిసి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ... జిల్లా పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ ఎలక్షన్స్ సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయానికి పాల్పడిందని బతుకమ్మ చీరలు గత రెండు సంవత్సరాల నుంచి పంచకుండా కేవలం ఎలక్షన్ల ముందు ఎలక్షన్ల కోసం, ఓట్ల కోసం రేవంత్ రెడ్డి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మున్సిపాలిటీ పరిధిలో మహిళలకు చీరల పంపిణీ చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలక్షన్లు ఎప్పుడు పెట్టిన ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.. కలెక్టర్ సంతోష్ వెంటనే స్పందించి ఈ చీరలు పంచుతున్న అధికారుల పైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ అక్కల రమాదేవి,జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు సమత గౌడ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ,మాజీ కౌన్సిలర్ త్యాగ రాజు ,మహిళ మోర్చా భారతి, బిజెపి నాయకుడు రమేష్ తదితరులు ఉన్నారు..



జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఆదర్స్ శురభి కు పూల మొక్కను అందజేస్తున్న జిల్లా నూతన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చుక్క రవి

## వనపర్తి జిల్లా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌గా బాధ్యతల స్వీకరణ

వనపర్తి జిల్లా ప్రతినిధి,జనవరి 21(ప్రభాత ఉదయం)

వనపర్తి జిల్లా అసి స్టెంట్ లేబర్ ఆఫీసర్ గా చుక్క రవి గురువారం బాధ్యతలు స్వీకరించారు.వనపర్తి జిల్లా అమరచింత మండలం ఈర్లదిన్నె గ్రామానికి చెందిన చుక్క రవి గత సంవత్సరం విడుదల చేసిన గ్రూప్ 2లో 243 ర్యాంక్ సాధించి అసి స్టెంట్ లేబర్ ఆఫీసర్ ఎంపికయ్యారు. శిక్షణ కాలం ముగియడంతో వనపర్తి జిల్లా అసి స్టెంట్ లేబర్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్స్ శురభి ని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో చుక్క పార్వతమ్మ దామోదర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



## డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్‌ని కలిసిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 22(ప్రభాత ఉదయం):

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ ని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జనగామ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపించే దిశగా చేపట్టాల్సిన కార్యాచరణ, బలమైన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ, సంఘటనా బలోపేతం, బూత్ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు వ్యూహాత్మక ప్రణాళిక వంటి ముఖ్య అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.జనగామ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలని, కార్యకర్తల సమన్వయంతో ప్రజల్లోకి వెళ్లే స్పష్టమైన ప్రణాళిక అమలు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశం లో పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వంగాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కేటిదొడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షులు రాజీవ్ రెడ్డి

## ఉపాధి హామీ పేరు మార్పు సరికాదు

డిసిసి అధ్యక్షులు రాజీవ్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి22(ప్రభాత ఉదయం)

పూర్వపు ఉపాధి హామీ పథకం స్వరూపాన్ని మార్చి కేంద్రం ప్రజలను మోసం చేస్తుందని డీసీసీ అధ్యక్షుడు ఎం రాజీవ్ రెడ్డి అన్నారు.గురువారం కేటిదొడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ...కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మరో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టాలని, ఉన్న పథకాన్ని రద్దు చేయడం సరికాదన్నారు. దేశంలో ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. అందులో భాగంగా గాంధీజీ పేరు తొలగించిందని విమర్శించారు. ఈనెల 26న ప్రతీ గ్రామ పంచా యతీలో కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా తీర్మానాలు చేయాలని పిలుపునిచ్చారు. తీర్మాన ప్ర తులను రాష్ట్రపతికి పంపిస్తామని వెల్లడించా రు. ఈ కార్యక్రమంలో గద్వాల మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు, మండలాధ్యక్షుడు ఉరుకుంద గ్రామ సర్పంచ్ వీరన్న, నాయకులు యుగేందర్ గౌడ్, టీచర్ గోవింద్, అయా గ్రామాల సర్పంచ్ లు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ఐక్యత, స్నేహభావాలను బలోపేతం చేయడమే ఈ టోర్నమెంట్ లక్ష్యం

రిపబ్లిక్ డే సందర్భంగా టోర్నమెంట్ ఆటల పోటీలు....

హౌసింగ్ బోర్డ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సాధు ప్రతాప్ రెడ్డి

కూకట్‌పల్లి, జనవరి 22 (ప్రభాత ఉదయం)

రిపబ్లిక్ డే సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు సాధు ప్రతాప్ రెడ్డి తెలిపారు. కాలనీ వాసుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ఐక్యత, స్నేహభావాలను బలోపేతం చేయడమే ఈ టోర్నమెంట్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్‌లో భాగంగా బాడ్మింటన్, చెస్, క్యారమ్ వంటి ఇండోర్ గేమ్స్‌తో పాటు మహిళలు, పిల్లల కోసం ప్రత్యేక ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. విజేతలకు రిపబ్లిక్ డే రోజున బహుమతులు, సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు. కాలనీ యువత, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని, పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

## ప్రయాణికులకు రోడ్డు భద్రత పై అవగాహన

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 22(ప్రభాత ఉదయం):

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా గురువారం జనగామ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రయాణికులు బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ముక్యంగా రోడ్డు దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రవాణా శాఖ ఏఎంవిఐ మహేష్ గౌడ్, కానిస్టేబుల్ సమద్, హోమ్ గార్డ్స్ శ్రీను, రణధీర్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.





## గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి22(ప్రభాత ఉదయం)

గద్వాల్ పట్టణంలోని మైనారిటీ రెసిడెన్సీయల్ బాలికల పాఠశాలలో 2026ఉ27 విద్యాసంవత్సరానికి ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానించినట్లు ప్రిన్సిపల్ భవాని పేర్కొన్నారు. గురువారం గద్వాలలోని దౌదర్ పల్లిలోగల మండల పరిషత్ ఉన్నత పాఠశాలను మైనారిటీ రెసిడెన్సీయల్ (బాలికల) ఉపాధ్యాయ బృందం సందర్శించి ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం ఉపాధ్యాయ బృందం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.గురుకులాల ద్వారా ప్రభుత్వం పేద విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు వసతి సౌకర్యాలు కల్పిస్తోందని తెలిపారు. గురుకులాల్లో అభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం రుచికరమైన అందించడంజరుగుతుందన్నారు. 2026ఉ27 విద్యా సంవత్సరంలో 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భవాని, వ్యాయామ ఉపాధ్యాయురాలు రాధ, శారద, ఉపాధ్యాయులు ముని బసీరా, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంత్రి సీతక్క చేతుల మీదుగా జిల్లాలో పలు ప్రారంబోత్సవ, శంకుస్థాపనలు





జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 22 (ప్రభాత ఉదయం):

రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క చేతుల మీదుగా నేడు జనగాం జిల్లా లో పలు ప్రారంబోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాలు ఉన్న సందర్బంగా...అందుకు సంబందించిన పనులని గురువారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. హైదరాబాద్ నుండి జనగాం పట్టణం లోకి వచ్చే ఎంట్రన్స్(జనగాం బై పాస్ ) వద్ద ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలను,జనగాం బస్ స్టాండ్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సూర్య నమస్కారాల విగ్రహాలను,బతుకమ్మ కుంట లో ఏర్పాటు చేసిన ఓపెన్ పార్క్, పంచతంత్ర పార్క్ అలాగే దయా నిలయం లో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ కి సంబందించిన తదితర ప్రారంభోత్సవాల పనులని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ పలు సూచనలను చేసారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డీవో గోపిరామ్, ఆర్ అండ్ బి ఈ ఈ, మున్సిపల్ కమిషనర్, డి ఈ, ఏ. ఈ లు తదితరులు పాల్గొన్నారు

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

## వెజ్ నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు పూర్తి చేయాలని

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

### పనులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి

**కొత్తకోట, జనవరి 22 (ప్రభాత ఉదయం)**

కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో వెజ్,నాన్ వెజ్ మార్కెట్ భవనాన్ని వెంటనే పూర్తి చేయాలని భారత్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో గురువారం ఆ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి టి యు ఎఫ్ ఐ డి సి రెండు కోట్లు నిధులు కేటాయించి వెజ్ అండ్ నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులకు శ్రీకారం చుట్టి 70 శాతం పనులు పూర్తి చేసినా.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 26 నెలలు పూర్తి కావస్తున్న ఆ మిగిలి పోయిన పనులు పూర్తి చేయకపోవడంతో బి ఆర్ ఎస్ శ్రేణులు అసంపూర్తిగా మిగిలిన వెజ్ నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వద్ద దాదాపుగా రెండు గంటల పాటు నిరసన వ్యక్తం చేసి కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న విధానాన్ని ఎండగట్టారు.మిగిలిపోయిన పనులు చేయిస్తే గత ప్రభుత్వానికి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కి పేరు వస్తుందని అక్కస్సుతో ఆ పనులను చేపట్టడం లేదని ఆరోపించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ సైదయ్యకు కలసి వెంటనే వెజ్ నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను ప్రారంభించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.ప్రస్తుత ఎమ్మెల్యే జిఎంఆర్ , కొత్తకోట మున్సిపల్ ప్రత్యేక అధికారి , జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి బిఆర్ఎస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ కు సంబంధించిన



మిగిలిపోయిన 30% పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంతో చేయించాలని డిమాండ్ చేశారు.లేని సమక్షంలో ప్రస్తుతం జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ ,మాజీ జెడ్పిటిసి పొగాకు విశ్వశ్వర్ ,మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్ ,మాజీ సిడిసి చైర్మన్లు బీసం చెన్నకేశవరెడ్డి ,కోట్ల జగన్మోహన్ రెడ్డి , బి ఆర్ ఎస్ అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్,మాజీ కౌన్సిలర్లు,మాజీ కో అప్షన్ సభ్యులు,మాజీ వార్డు సభ్యులు,మాజీ డైరెక్టర్లు,కొత్తకోట




## బేలలో అక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలను కాపాడండి

**ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 22 ( ప్రభాత ఉదయం)**

ఆదిలాబాద్ జిల్లా బేల మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఒల్లఫ్ వార్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో మొదటి సారిగా జరిగిన గ్రామ సభలో గ్రామస్థులు పలు సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకొచ్చారు.బేల గ్రామంలో ప్రభుత్వ స్థలాలను గుర్తుతెలియని వ్యక్తులు ఆక్రమించుకున్నారని సర్పంచ్ దృష్టికి తీసుకొచ్చారు.అదేవిధంగా గ్రామంలో విచ్చలవిడిగా ఏర్పడిన బెల్టు షాప్ ల వల్ల యువత చెడు మార్గంలో పయనిస్తున్నారని చెప్పుకొచ్చారు. గ్రంథాలయంలో మౌళిక సదుపాయాలు కల్పించాలని, యువతీ,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, రోడ్లపైన తిరుగుతున్న పశువులను అరికట్టాలని కోరారు. ప్రభుత్వం ద్వారా అందుతున్న ఇందిరమ్మ ఇండ్లను నిరుపేదలకు ఇవ్వాలని ఆ విదంగా ఇందిరమ్మ కమిటీలు పనిచేయాలని లేనియెడల కమిటీలను రద్దు చేయాలనీ కోరారు. ప్రతి గ్రామ సభలో సంబంధిత అధికారులు ప్రతి ఒక్కరు పాల్గొనేలా చూడాలని గ్రామస్థులు కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఈ రోజు నిర్వహించిన గ్రామ సభలో గ్రామస్థులు పలు సమస్యలను గ్రామ సభ దృష్టికి తీసుకొచ్చారన్నారు.ప్రతి సమస్యలను పరిష్కారం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.
గ్రామ సభలో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనేలా చూస్తామన్నారు.
కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలను కూడా వెలికితిస్తామన్నారు.




## వైభవంగా చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి వారి పల్లకి సేవ

**గద్వాల జిల్లా ప్రతినిధి,జనవరి 22(ప్రభాత ఉదయం)**

భక్తుల కోరికలు, చింతలు తీర్చే కొంగు బంగారమైన ధరూర్ మండలంలోని పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు భీంసేనా చారి జోషీ ఆధ్వర్యంలో బుధవారం అంకురార్పణ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు. గురువారం స్వామి వారికి ఉపనయనం, తెప్పోత్సవ, పల్లకిసేవ, ప్రభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తొలుత ఆలయంలో మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, పూజ లు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తిని పట్టువస్త్రాలతో అలంకరించి పల్లకిలో కొలువుదీర్చి మేళతాళాల మధ్య ఆలయం చుట్టూ ఊరేగించారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి, స్వామి వారిని దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టమైన స్వామి రథోత్సవ కార్యక్రమం శుక్రవారం రాత్రి నిర్వహించున్నారు. స్వామి వారి రథోత్సవ కార్యక్రమాన్నికి తిలకించేందుకు వేలాదిమంది భక్తులు తరలినున్న నేపథ్యంలో ధరూర్ ఎస్ఐ నందీకర్ ఆధ్వర్యంలో భారీ బందొబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సి.గిరిరావు, ఆలయ ఈఓ కవిత, ప్రధాన అర్చకులు శ్రీకాంత్ జోషీ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో ఎంపీ డాక్టర్ కే లక్ష్మణ్‌కు స్వాగతం పలికిన బిజెపి నాయకులు



**శంషాబాద్, జనవరి 22(ప్రభాత ఉదయం)**

శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు లో బిజెపి ఓబీసీ జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్ కు రాజేంద్రనగర్ బిజెపి నాయకులు స్వాగతం పలికారు. రెండు రోజుల క్రితం భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ ఎన్నిక రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించి తిరిగి హైదరాబాద్ వచ్చిన సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ కి ఘనంగా సన్మానం చేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గోషామహల్ గోల్కొండ జిల్లా బిజెపి ఇన్చార్జి వైస్ శ్రీధర్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి యం కొమురయ్య ,రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి గుడిసె యాదయ్య, రాజేంద్రనగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు జి బాబురావు , డివిజన్ ఎస్ సి మోర్చా ప్రధాన కార్యదర్శి ఇ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నాగోబాను దర్శించుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

### గిరిజన సంస్కృతిని కాపాడు కోవడమే ప్రభుత్వ లక్ష్యం

### నాగోబాను దర్శించుకున్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

**ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 22 (ప్రభాత ఉదయం)**

ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామంలో వెలసిన మెస్రం వంశీయుల ఆ రాధ్య దైవం నాగోబాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం సాయ త్రం దర్శించుకున్నారు. వారితో పాటు రాష్ట్ర మంత్రి అట్లూరి ల క్ష్మణ్, ఎమ్మెల్యే బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఇతర ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారు లు దర్శించుకుని ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఆలయా నికి చేరుకున్న ఉప ముఖ్య మంత్రికి మెస్రం వంశీయులు, ఆలయ పూజారులు సంప్రదా యబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.



ఆలయ గర్భాలయంలో నాగోబాకు అ భిషేకాలు నిర్వహించి, పూజ లు చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్ర మార్క మాట్లాడుతూ, నాగో బా జాతర గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్ద మని, ఈ పురాతన సంప్రదా యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు.కేస్లాపూర్ నాగోబా ఆలయ అభివృద్ధికి, జాతరకు వచ్చే భక్తుల సౌకర్యా ర్థం అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుంద ని హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయా ల కల్పన, విద్య, వైద్య రంగాల పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సా రించిందని, గిరిజన బిడ్డల అ భివృద్ధికి అన్ని విధాలా అండ గా ఉంటామని భరోసా ఇచ్చా రు. జాతర సందర్భంగా భక్తు లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, పారి శుధ్యం, రవాణా సౌకర్యాలను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ను ఈ సందర్భంగా ఆదేశించా రు. అలాగే, శాంతిభద్రతల పరిరక్షణలో ఎస్పీ అఖిల్ మ హాజన్ ఆధ్వర్యంలో పోలీసు యంత్రాంగం చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రిని, మంత్రి, ప్రజాప్రతినిధులు, అధికారుల ను మెస్రం వంశీయులు శాలు వాలతో సన్మానించి, నాగోబ చిత్రపటాలను బహుకరించా రు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు, మెస్రం వంశీయులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేడు జిన్నారంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం

### హాజరుకానున్న రాష్ట్ర మంత్రి వివేక్, పార్టీ సమన్వయకర్తలు

**పటాన్ చెరు, జనవరి 22 (ప్రభాత ఉదయం):**

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జిన్నారం ఎన్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా జిన్నారం, గడ్డపోతారం, గుమ్మడిదల మున్సిపాలిటీల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంఛార్జి వివేక్ వెంకటస్వామి, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్, మెదక్ పార్లమెంట్ స్థాయి సమన్వయకర్త నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మూడు మున్సిపాలిటీల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు నాయకులు అనుబంధ సంస్థల నాయకులు హాజరుకావాలని కోరుతూ జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే కృష్ణ ఆ ప్రకటనలో కోరారు.



## మహా శివుడి ఆశీస్సులు అందరిపైనా ఉండాలి

### మాజీ కౌన్సిలర్ నరసింహ రాజు

**పటాన్ చెరు, జనవరి 22 (ప్రభాత ఉదయం):**

పరమశివుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపైనా ఉండాలని ప్రార్థించినట్లు కాంగ్రెస్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ నరసింహ రాజు చెప్పారు. బొల్లారం డివిజన్ పరిధిలోని బీరప్ప బస్తీ లో గురువారం జరిగిన శివ స్వాముల పూజ కార్యక్రమానికి ముఖ్య అర్చకులుగా సతీష్ గురుస్వామి, మల్లేష్ రెడ్డి గురుస్వామి, సంగమేశ్వర గురుస్వామి శివ రెడ్డి స్వామి అధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కె. నరసింహరాజు శివ స్వాములతో కలిసి భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా శివుడు ఆశీస్సులు అందరిపైనా ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిందర్ రెడ్డి, రాంరెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఢిల్లేశ్వర్,దయాకర్, టీం కెఎన్ఆర్ సభ్యులు మరియు బస్తీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.




## మైలగడ్డ స్టేజ్‌లో వరుస చోరీలు

### యేడాదీ కాలంలో నాలుగవ సారీ చోరీ

### పోలీసులకు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం

**గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 22(ప్రభాత ఉదయం)**

కేటిదొడ్డి మండలం రాయచూర్ రహదారిపై గల మైలగడ్డ స్టేజ్ సమీపంలో పలు దుకాణాల్లో వరుస చోరీలకు చోటు చేసుకుంటున్నాయి. మైలగడ్డ స్టేజ్ వద్ద రేకులతో ఏర్పాటు చేసుకున్న షాపులను గుర్తు తెలియని వ్యక్తులు కట్టర్ తో కట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్నారు. యేడాదిలోపల నాలుగు సార్లు గుర్తు తెలియని వ్యక్తులు చోరీలకు పాల్పడటంతో వ్యాపారులు ఆందోళనకు గురవుతున్నారు. తాజాగ గురువారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు పేయింట్ షాపులో చొరబడి కొంత నగదును, సుమారు రెండు లక్షల విలువచేసే ఫేయింట్ (రంగుల ) డబ్బాలు ఎత్తుకెళ్లారు. అదే విధంగా కిరాణం, ఫంచర్ షాపుతో పాటు మరో రెండు దుకాణాలలో చోరీలు జరిగినట్లు బాధితులు ఆరోపించారు. ఇలా దొంగతనాలు చోటు చేసుకుంటూ పోతే వ్యాపారాలు ఎలా చేసుకోవాలంటూ వ్యాపారులు మనోవేధనకు గురవుతున్నారు. సంవత్సరం మొత్తం కష్టార్జీతం అంతా దొంగల పాలవుతోందని వారు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. తాజా ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వ్యాపారులు విముఖత చూపెట్టినట్లు తెలుస్తోంది. గతంలో చోరీ జరిగినప్పుడల్లా పోలీసులు ఫిర్యాదులు చేసిన కాగితాలకే పరిమితం అవుతోందని ఇప్పటి వరకు ఎలాంటి పురోగతిసాధించలేదని బాధితులు పేర్కొన్నారు. తాజ ఘటనపై కేటిదొడ్డి ఎస్ఐ పి.శ్రీనివాసులు ను సంప్రదించగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని, తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

# అనేక దేశాల్లో అస్థిరతలకు కుట్రలు

**ప్రపంచంపై పెత్తనం సాగించాలన్న ట్రంప్ రాజ్యకాంక్ష కారణంగా అనేక దేశాల్లో అస్థిరత నెలకొంటోంది. అయితే సుంకాలు లేదంటే బెదరింపులు..మరీ అయితే దాడులు అన్న మంత్రాన్ని ఎంచుకున్న ట్రంప్ రంపం కోతలు పెడుతున్నారు. అనేక దేశాలు ఇప్పుడు ట్రంప్ గుప్పిట్లో ఇరుక్కున్నాయి. పైకి తీయగా మాట్లాడుతూ..తన ధృతరాష్ట్ర కౌగిలిని బిగిస్తున్నారు. వెనిజులా తరవాత ఇరాన్‌లో అదే తరహా సన్నాహాలకు దిగినా ఎందుకనో వెనకడుగు వేశారు. అమెరికా సిఐఎ ఇప్పుడు ప్రపంచంలో చిచ్చు పెట్టే పనిలో ఉంది. శ్రీలంక,బంగ్లాదేశ్,నేపాల్, ఇరాన్, ఇరాక్, ఇలా చెప్పకుంటూ పోతే అనేక దేశాల్లో అంతర్గత కలహాలకు ఆజ్యం పోస్తోంది. భారత్‌ను దెబ్బతీసేందుకు నానారకాల గడ్డీ కరిచింది. సిఐఎ గుప్పిట తెలియ కుండానే పడ్డ ఎందరో తమ దేశంలో అస్థిరతకు కారణం అవుతున్నారు.**

అందులో భారత్‌లోని కొందరు నేతలు కూడా ఉన్నా ఆశ్చర్యపడాల్సిన పనిలేదు. ఎందుకంటే కొంతకాలంగా భారత్‌లో అస్థిరతకు అనేక రకాల ప్రయత్నాలు సాగాయి. మణిపూర్ అల్లర్లు, రైతుల ఆందోళనలు, సర్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు, సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, బంగ్లాను ఎగదోయడం, పాక్‌కు పాలుపోసి పెంచడం వంటివన్నీ భారత్‌లో అస్థిరతకు కారణాలుగా చూడాలి. తాజాగా ఇరాన్‌లో సాగుతున్న ఆందోళనలను అమెరికా ఎగదోస్తోంది. అక్కడి ప్రజల్లో విషం నిండానికి ప్రయత్నం చేస్తోంది. అయితే ఇరాన్‌పై సైనిక చర్య తప్పదంటూ ఇటీవల వరుస హెచ్చరికలు చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతానికి వెనక్కి తగ్గినట్టే కనిపిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు చేపట్టిన నిరసనకారుల అణచివేత విషయంలో టెహ్రాన్ మెత్తబడినట్లు కనిపిస్తోందని పేర్కొన్న ఆయన.. సమీప భవిష్యత్తులో ఆ దేశంపై దాడి చేయబోమన్న సంకేతాలిచ్చారు. దనీఇకి కూడా కారణం లేకపోలేదు. ఇరాన్‌పై దాడులకు దిగితే ఆ దేశంలో అనిశ్చితి మరింత పెరిగే ముప్పుండటంతో పాటు అది దీర్ఘాకాలిక యుద్ధంగా పరిణమించే ప్రమాదం ఉందన్న హెచ్చరికలు వచ్చాయి. అలాగే ప్రాంతీయంగా తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తే అవకాశాలు ఉండటం క ఊడా అమెరికా గమనించి ఉంటుంది. పరిమిత స్థాయి సైనిక చర్యతో ఆగిపోకుండా దీర్ఘకాలం పాటు దాడులు కొనసాగించక తప్పని పరిస్థితులు నెలకొంటే కొత్త తలనొప్పులు రావచ్చని ట్రంప్‌కు సలహాలు అందాయని అంటున్నారు. అందుకే సైనిక చర్యపై ట్రంప్ నిర్ణయం మార్పునకు కారణమైనట్లు తెలుస్తోంది. నిరసనకారులపై ఉక్కుపాదం మోపితే ఇరాన్ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ట్రంప్ పదేపదే హెచ్చరించాక కొంత తగ్గారని గమనించాలి. 24 గంటల్లోనే టెహ్రాన్‌పై వాషింగ్టన్ సైనిక చర్యకు దిగడం ఖాయమనీ అంతా అనుకున్నారు. పశ్చిమాసియాలోని పలు వైమానిక స్థావరాల నుంచి అమెరికా హడావుడిగా తన బలగాలను కొంతమేర ఉపసంహరించుకోవడంతో సైనిక చర్య తప్పదన్న వార్తలకు బలాన్నిచ్చాయి. అయితే ట్రంప్ కొంత తెలివిని ప్రదర్శించారనే అనుకోవాలి. అందుకే ప్రస్తుతానికి సైనిక చర్య ప్రయత్నాలు నిలిచిపోయినట్టే కనిపిస్తున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల్లో చురుగ్గా పాల్గొన్న ఎర్ఫాన్ సొల్తానీ అనే 26 ఏళ్ల యువకుడికి ఈ నెల 14న మరణశిక్ష అమలు చేయాలని ఇరాన్ తొలుత భావించింది. కానీ చివరి నిమిషాల్లో ఆ శిక్ష అమలును నిలిపివేసింది. సైనిక చర్యపై ట్రంప్ వెనక్కి తగ్గడానికి ఇది బాగా ఉపయోగపడిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇరాన్‌పై దాడుల విషయంలో ట్రంప్ వెనక్కు తగ్గడానికి ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు



కూడా ఓ ప్రధాన కారణమని తెలుస్తోంది. ఇరాన్ అంత తేలికగా తలొగ్గబోదని ట్రంప్‌నకు నెతన్యాహు హితబోధ చ ఏసి ఉంటారని కూడా అంటున్నారు. గతంలో టెహ్రాన్‌పై సైనిక చర్యను కోరిన నెతన్యాహుయే ఇప్పుడు దాడులు వద్దని స్వయంగా చెప్పడం ట్రంప్‌ను పునరాలోచనలో పడేసి ఉంటుందన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. గల్ఫ్‌లో అమెరికా మిత్రదేశాలైన సౌదీ అరేబియా, ఖతార్, ఒమన్ వంటి దేశాలతో పాటు ఈజిప్టు కూడా సైనిక చర్య నివారణకు ట్రంప్‌తో ముమ్మరంగా దౌత్య ప్రయత్నాలు చేశాయి.

**ఇరాన్‌పై దాడులు ప్రాంతీయంగా యుద్ధమేఘాలకు కారణమవుతాయని, దానివల్ల అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ కుదుపులకు లోనవుతుందని సూచించాయి. అయితే ఇరాన్‌లో నిరసనకారులపై హత్యాకాండను ఆపడమే తన ప్రాథమిక లక్ష్యమని ఆయా దేశాల అధికారులతో ట్రంప్ తెలిపారు. టెహ్రాన్ ఆ దిశగా సంకేతాలిస్తే సైనిక చర్యకు దిగబోనని స్పష్టం చేశారు.**

ఆపై కొన్ని గంటలకే ఎర్ఫాన్ సొల్తానీ మరణశిక్షను టెహ్రాన్ నిలిపివేయడం, 'ఇది శుభవార్త.. ఇదే కొనసాగుతుందని ఆశిస్తున్నా' అంటూ అమెరికా అధ్యక్షుడు వ్యాఖ్యలు చేయడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. నిరసనకారుల మరణశిక్షలను నిలిపివేసినందుకు ఇరాన్‌కు ట్రంప్ కృతజ్ఞతలు తెలపడం గమనార్హం. ఇదిలావుంటే ఇరాన్ అత్యంత తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఆర్థిక కష్టాలపై ప్రారంభమైన నిరసనలు దేశవ్యాప్తంగా విస్తరించి, సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖామెనీ అధికారానికి నిరంతర సవాలుగా మారింది. హింస పెరుగుతున్న వేళ, ఉరిశిక్షల బెదిరింపులు, దాదాపు సంపూర్ణ ఇంటర్నెట్ నిలిపివేత, అలాగే ముఖ్యంగా అమెరికా వంటి విదేశీ శక్తుల జోక్యం...ఇరాన్ అంతర్గత కలకలిని మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. మానవ హక్కుల సంస్థలు పరిస్థితులు వేగంగా క్షీణిస్తున్నాయని హెచ్చరిస్తున్నాయి. సంపూర్ణ ఇంటర్నెట్ బ్లాక్‌ఔట్ కారణంగా హత్యలు, అరెస్టులపై ఖచ్చితమైన సమాచారం అందడం లేదని తెలుస్తోంది. ఇప్పటికే ఇరాన్‌లోని 31 ప్రావిన్సులన్నింటిలోనూ నిరసనలు చెలరేగాయి. 180కు పైగా నగరాల్లో వందలాది ప్రదర్శనలు నమోదయ్యాయి. ఇటీవలి వారాల్లో కనీసం 850 మంది మరణించారని, 2,300 మందికి పైగా అరెస్టయ్యారని హక్కుల సంఘాలు అంచనా వేస్తున్నాయి. బ్లాక్‌ఔట్ వల్ల కుటుంబాలు పరస్పరం సంబంధాలు కోల్పోయాయి. ఇదంతా జరుగుతుండగానే భద్రతా బలగాలు తమ దమన చర్యలను మరింత కఠినతరం చేశాయి.

**తాజా నిరసనలకు కారణం ఆర్థిక పతనం ప్రధాన కారణంగా చెప్పకోవాలి. ఇరానియన్ రియాల్ చరిత్రలో ఎన్నడూ లేని స్థాయికి పడిపోయింది. ద్రవ్యోల్బణం సుమారు 40 శాతానికి చేరింది. ఆహారం, ఇంధన ధరలు ఆకాశాన్నంటాయి.**

పెట్రోల్ ధరల పెంపు, చాలా వస్తువులపై సబ్సిడీ మారకపు రేట్ల రద్దు ఇవన్నీ అనేక కుటుంబాలను అంచుల దాకా నెట్టాయి. అయితే నిరసనలు త్వరలోనే ఆర్థిక అంశాలను దాటి, రాజకీయ దమనంపై ఉన్న కోపాన్ని ప్రతిబింబించాయి. నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘర్షణాత్మక ధోరణి అవలంబించారు. నిరసనలు కొనసాగించాలని ఇరానీయులను ప్రోత్సహిస్తూ వచ్చారు. మొత్తంగా ట్రంప్ వెనక్కి తగ్గినా ఇరాన్ తాజా పరిస్తితులు దారికి వస్తాయా అన్నది అనుమానమే. ఛాందసవాద పాలన కారణంగా ప్రజలు నలగి పోతున్నారు. దీనినుంచి బయటపడే మార్గాలను ఇరాన్ ఆలోచించాల్సి ఉంది.

# వసంత పంచమి విశిష్టత

సరస్వతీదేవిని మాఘపంచమినాడు శ్రీపంచమి పేరిట ఆరాధిస్తారు. సర్వవిద్యలకూ ఆధారం వాగ్దేవే కనుక చిన్నపెద్ద తేడాల్లేకుండా పుస్తకాలు, కలాలు అమ్మవారి దగ్గర పెట్టి ఈ రోజున ఆరాధిస్తారు. సంగీత నృత్యసాహిత్యాలకు కూడా ఈ దేవీ యే మూలం కనుక ఈ తల్లిని నృత్యకేళీవిలాసాలతో స్తుతిస్తారు. ఈ శ్రీపంచమినే వసంత పంచమి అని మదన పంచమి అని అంటారు. ఈ తల్లిని జ్ఞానప్రాప్తి కోసం ఆరాధించమని బ్రహ్మవైవర్తపురాణం చెప్తోంది. ఈ శ్రీపంచమినాడు సరస్వతిని ఆరాధించే విధివిధానాలను నారదునకు శ్రీమన్నారాయణుడు వివరించినట్లు దేవీ భాగవతం చెప్తోంది.

మాఘమాసం శిశిరఋతువులో వసంతుని స్వాగతచిహ్నమూగా ఈ పంచమిని భావిస్తారు. ఋతురాజు వసంతుడు కనుక వసంతుని, ప్రేమను

కలిగించేవాడు మదనుడు కనుక మదనుణ్ణి, అనురాగ వల్లి అయిన రతీదేవిని ఆరాధన చేయటం కూడా శ్రీపంచమినాడే కనబడుతుంది. వీరి ముగ్గురిని పూజించడం వల్ల వ్యక్తుల మధ్య ప్రేమాభిమానాలు కలుగుతాయి. దానివల్ల జ్ఞాన ప్రవాహాలు ఏర్పడుతాయి.

అమ్మ దగ్గర అక్షరాభ్యాసం చేయస్తే పిల్లలు జ్ఞాన రాశులు అవుతారు. సరస్వతి ఆరాధన వల్ల వాక్శుద్ధి కలుగుతుంది. అమ్మ కరుణతో సద్బుద్ధినీ పొందుతారు. మేధ, ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తుల స్వరూపమే శారదాదేవి. అందుకే ఈ దేవిని శివానుజ అని పిలుస్తారు.

శరన్నవరాత్రులల్లో మూలా నక్షత్రం రోజున సరస్వతీ రూపంలో దుర్గాదేవిని ఆరాధించినప్పటికీ మాఘమాసంలో పంచమి తిథినాట సరస్వతీదేవికి ప్రత్యేక ఆరాధనలు విశేష పూజలు చేస్తారు.

"చంద్రికా చంద్రవదనా తీవ్రా మహాభద్రా మహాబలా భోగదా భారతీ భామా గోవిందా గోమతీ శివా" అని ప్రతిరోజూగాని, పంచమినాడు సప్తమి తిథులలో కాని, సరస్వతీ జన్మనక్షత్రం రోజు గాని పూజించిన వారికి ఆ తల్లి కరుణాకటాక్షాలు పుష్కలంగా లభిస్తాయి.



అహింసకు అధినాయిక సరస్వతిదేవి. సరః అంటే కాంతి. కాంతినిచ్చేది కనుక సరస్వతి అయింది. అజ్ఞాన తిమిరాంధకారాన్ని దూరం చేసి విజ్ఞాన కాంతికిరణ పుంజాన్ని వెదజల్లే దేవత సరస్వతీ.

ఈ అహింసామూర్తి తెల్లని పద్మములో ఆసీనురాలై వీణ, పుస్తకం, జపమాల, అభయ ముద్రలను ధరించి ఉంటుంది. అహింసామూర్తి కనుకనే ఈ తల్లి చేతిలో ఎటువంటి ఆయుధాలు ఉండవు. జ్ఞానకాంతిని పొందినవారికి ఆయుధాల అవసరం ఏమీ వుండదు కదా. ఈ తల్లిని తెల్లని పూవులతోను,శ్వేత వస్త్రాలతోను, శ్రీగంధముతోను, అలంకరిస్తారు. పచ్చని వస్త్రాలను లేక తెల్లని వస్త్రాలను ధరించి తెల్లని పూలతో అర్చనాదులు చేసి క్షీరాన్నాన్ని, నేతితోకూడిన వంటలను, నారికేళము, అరటిపండ్లను చెరకును నివేదన చేస్తారు. ఆ తల్లి చల్లని చూపులలో అపార విజ్ఞాన రాశిని పొందవచ్చు.

నారికేళము, అరటిపండ్లను చెరకును నివేదన చేస్తారు. ఆ తల్లి చల్లని చూపులలో అపార విజ్ఞాన రాశిని పొందవచ్చు.

"వాగేశ్వరీ, మహాసరస్వతి, సిద్ధసరస్వతి, నీలసరస్వతి, ధారణ సరస్వతి, పరాసరస్వతి, బాలాసరస్వతి" ఇలా అనేక నామాలున్నప్పటికీ "సామాంపాతు సరస్వతీ.... " అని పూజించే వారు ఆ తల్లికి ఎక్కువ ప్రేమపాత్రులట.

సరస్వతీ దేవిని ఆవాహనాది షోడశోపచారాలతో పూజించి సర్వవేళలా సర్వావ స్థలయందు నాతోనే ఉండుమని ప్రార్థిస్తారు. వ్యాసవాల్మీకాదులు కూడా ఈ తల్లి అనుగ్రహంతోనే వేదవిభజన చేయడం, పురాణాలు, గ్రంథాలు, కావ్యాలు రచించడం జరిగిందంటారు. పూర్వం అశ్వలాయనుడు, ఆదిశంకరాచార్యులు కూడా ఈ తల్లిని ఆరాధించి ఉన్నారు.



## టిడిపి నేత బంగారయ్య హత్య కేసు

### 12మందిని అరెస్ట్ చేసిన పోలీసులు

కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామంలో జరిగిన తెలుగుదేశం పార్టీ నేత బంగారయ్య హత్య కేసులో ఏపీ పోలీసులు వేగంగా స్పందించారు. రాజకీయ కక్షల నేపథ్యంలో జరిగిన ఈ దారుణ హత్యకు సంబంధించి 12 మంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ హత్యకు పాత కక్షలే ప్రధాన కారణమని వెల్లడించారు. ఈ నెల 16న రాత్రి నిందితులు ముందస్తు పథకం ప్రకారం మాటువేసి కత్తులు, రాడ్లతో టీడీపీ నేతలపై దాడికి తెగబడ్డారని తెలిపారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బంగారయ్య.. ప్రాణాలు కోల్పోయారని చెప్పుకొచ్చారు. అరెస్ట్ అయిన 12 మంది నిందితులు అధికారికంగా వైసీపీకి చెందిన నేతలుగా గుర్తించారు. ప్రధాన నిందితుడైన కోటనందూరు మండలం వైసీపీ మండల అధ్యక్షుడు చింతకాయల చినబాబు ఈ హత్యలో ప్రధాన సూత్రధారిగా ఉన్నారని పోలీసులు నిర్ధారించారు. మిగిలిన 11 మంది కూడా స్థానిక వైసీపీ కార్యకర్తలు, నాయకులని పోలీసులు తెలిపారు.సాధారణంగా నిందితులను వాహనాల్లో తరలించే పోలీసులు.. ఈ కేసులో మాత్రం భిన్నంగా వ్యవహరించారు. నిందితులందరినీ తుని పట్టణంలోని ప్రధాన రహదారిపై పోలీసులు నడిపించారు. ప్రజలందరూ చూస్తుండగా నిందితులను రోడ్డుపై నడిపించుకుంటూ తీసుకెళ్లడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. నేరగాళ్లలో భయం పుట్టించేందుకే పోలీసులు ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తోంది.టీడీపీ నేత బంగారయ్య హత్యతో అల్లిపూడి గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిందితులు వైసీపీకి చెందిన కీలక నేతలు కావడంతో రాజకీయంగానూ ఈ కేసు ప్రాధాన్యం సంతరించుకుంది. పోలీసులు.. ఆ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.అరెస్ట్ చేసిన 12 మంది నిందితులను కోర్టులో హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించనున్నారు. హత్యకు వాడిన ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇంకా ఎవరి ప్రమేయమైనా ఉందా అనే కోణంలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. రాజకీయ కక్షలు నిండు ప్రాణాలను బలితీసుకోవడం పట్ల సామాన్య ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608